# సేవతో మానసిక ప్రశాంతత

**శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ వీలైనంతగా ఎదుటివారికి సాయపడాలంటూ, సేవ చేయడంతో ఉన్న ప్రశాంతత ఎందులోనూ లభించదంటూ స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.హరి అన్నారు. పట్టణంలోని శ్రీసత్యసాయి సేవాసమితి సభ్యులతో కలసి ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. మహాత్ముడైన బాపూజీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాల్సి ఉందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం వల్ల ఎలాంటి వ్యాధులు దరిచేరవని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. స్థానికంగా శ్రీసత్యసాయి సేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యాక్రమాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మేలచ్చూరు చంద్రశేఖర్, పాండురంగయ్య న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు.



**స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక పీడీఎం జి.హరి**